సూర్య
నేటి దినపత్రిక
18వ వసంతంలోకి
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
గురువారం,10 అక్టోబర్ 2024
8 పేజీలు

### ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో

# నాలుగేళ్ల చిన్నారి శ్రేష్టన్విత

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఏలూరు జిల్లా మండవల్లి మండలం ఆనందపురం గ్రామానికి చెందిన మహిళా పోలీస్ ప్రమీల బుంగ,హైదరాబాదులో సాఫ్ట్ వేర్ ఉద్యోగం చేస్తున్న ఇంటి పవన్ కుమార్ దంపతుల నాలుగేళ్ల కుమార్తె శ్రేష్ఠన్విత ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు దక్కించుకుంది.వీరికి ఒక కుమార్తె శ్రేష్ఠన్విత 4సంవత్సరాలు, కుమారుడు శ్రేష్ఠభినవ్ 1వ సంవత్సరం వయస్సు గలవారు న్నారు.వీరి కుమార్తె ఇంటి శ్రేష్ఠ అన్విత తన ప్రతిభను చాటుకుంది. ఇటీవల ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో చోటు సాధించింది. ఆమె ఇంగ్లీష్ అక్షరాలను వాటి సంఖ్యా క్రమం వరుసలో అత్యంత వేగంగా 13 సెకండ్ల 17 మిల్లి సెకండ్లలో పఠించినచిన్నారిగా గుర్తింపు పొందింది. ఈఘనత ఆమె తల్లిదండ్రులతో

- తరువాయి 2లో..



### పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికకు

# ఎన్డీయే సమాయత్తం

- టిడిపి - బిజెపి - జనసేన ప్రజాప్రతినిధుల సమావేశం
- ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎన్నికల పరిశీలకులు,ఎమ్మెల్సీ చిరంజీవి

**ఏలూరు,మేజర్‌న్యూస్:** గ్రాడ్యుయేట్ ఓటర్లు నీ గుర్తించటం, ఓట్లు నమోదు చేయటం, ఎన్నికల నిర్వహణ సహా పలు అంశాలపై ఎన్డీయే నాయకులకు దిశా నిర్దేశం చేశారు.సమావేశంలో రాష్ట్ర ఇరిగేషన్ శాఖా మంత్రి నిమ్మల రామానాయుడు, జిల్లా టిడిపి అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు, ఎమ్మెల్యేలు చింతమనేని ప్రభాకర్, బడేటి రాధాకృష్ణయ్య(చంటి), సొంగారోషన్‌కుమార్,బొలిశెట్టి శ్రీనివాస్, పత్చుమట్ల ధర్మరాజు,ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు,ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్పర్సన్‌ఘంటా పద్మశ్రీ ప్రసాద్,సహా ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన పలువురుఎన్డీయేపక్ష ఎమ్మెల్యేలు,



మాజీ ఎమ్మెల్యేలు,ప్రజా ప్రతినిధులు, నియోజకవర్గ ఇన్చార్జిలు, పలు కార్పొరేషన్ల చైర్మన్లు సహా పలువురు టిడిపి, బిజెపి, జన సేన నాయకులు పాల్గొన్నారు.

## వైసీపీ కార్యాలయం ప్రారంభించిన జిల్లా అధ్యక్షులు డిఎన్ఆర్



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఏలూరు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి పార్టీ నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన జిల్లాఅధ్యక్షులు దూలం నాగేశ్వరరావు. ఏలూరు నియోజకవర్గం ఇంచార్జ్ మామిళ్లపల్లి జయప్రకాష్, ఏలూరు జిల్లా పార్లమెంట్ ఇన్చార్జి కారుమూరి సునీల్ కుమార్ ,మాజీ ఎమ్మెల్యే లు తెల్లం బాలరాజు, మేక ప్రతాప్ అప్పారావు, పార్టీ నాయకులు జెట్టి గురునాధరావు, పిల్లంగోళ్ల శ్రీలక్ష్మి, వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచిన ఏలూరు జిల్లా





- జిల్లా యంత్రాంగం చేస్తున్న అవిరళ కృషికి దక్కిన గుర్తింపు..
- పిజిఆర్ఎస్‌లో అందిన వినతుల్లో 98.50 ఆడిట్ పూర్తి

- మిగతా 2 లో..

## శ్రీ సరస్వతి దేవి పూజలో జెడ్‌పి చైర్ పర్సన్ దంపతులు

**ఏలూరు,మేజర్‌న్యూస్:** దేవి నవరాత్రులు సందర్భంగా బుధవారం ఏలూరు బావిశెట్టి వారి పేటలో శ్రీ కనకదుర్గాంబ దేవస్థానంలో శ్రీ సరస్వతి దేవి పూజలో ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్ రావు పాల్గొన్నారు.



## కాలినడకన తిరుపతి చేరుకున్న పవన్ అభిమాని

**నర్సాపురంరూరల్,మేజర్‌న్యూస్ :** నర్సాపురం నియోజకవర్గంలో జనసేన అధినేతపవన్ కళ్యాణ్,మెగాస్టార్ చిరంజీవి అభిమానులుపెద్ద ఎత్తున ఉన్నారు. వారి పుట్టినరోజులు నియోజక వర్గంలో ప్రతి ఏటా ఘనంగా నిర్వహిస్తారు. చిరంజీవి ఇచ్చే పిలుపునందుకు పెద్ద ఎత్తున రక్తదానాలుసేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉంటారు. మండలంలోని తూర్పు తాళ్ల గ్రామానికి చెందిన



రావూరి వీర వెంకట సత్యనారాయణ పిఠాపురంలో పవన్ కళ్యాణ్ గెలిస్తే కాలినడకన తిరుపతి వస్తానని మొక్కుకున్నాడు. ఎన్నికలలో పవన్ గెలవడంతో పాటు ఉప ముఖ్యమంత్రిగా కూడా కొనసాగుతున్నారు. ఎన్నికల


- తరువాయి 2లో..

# ముగ్గురి ప్రాణాలను బలి తీసుకున్న కోడిపుంజు

### కవ్వగుంటలో విషాధం - కన్నీరు మున్నీరవుతున్న కుటుంబ సభ్యులు

**పెదవేగి,మేజర్‌న్యూస్ :** కోడిపుంజు ముగ్గురి ప్రాణాలను బలి తీసుకుంది పందేనికి సిద్ధం చేసే చర్యల్లో భాగంగా కోడిపుంజును నీటిలో ఈత కొట్టించడానికి ఇంటికి పక్కనే ఉన్న పోలవరం కాలువలోకి దిగిన అన్నదమ్ములు ప్రమాదవశాత్తుకాలువలోమునిగిపోగా,వారిని కాపాడబోయిన తండ్రి కూడా అదే కాలువలో పడి మృతిచెందాడు. దీనికి సంబంధించి పెదవేగి సీఐ కె.వెంకటేశ్వరరావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పెదవేగి మండలం కవ్వగుంట తోటల్లో ఉండే శెట్టిపల్లి వెంకటేశ్వరరావు భార్యదేవి,ఇద్దరుకుమారులుమణికంఠ, సాయి కుమార్లతో కలిసి పొలంలో ఇంటిని నిర్మించుకుని జీవనం సాగిస్తున్నారు. వెంకటేశ్వరరావుకు కోడిపుంజుల పెంపకం చేస్తుంటాడు.పుంజులను పెంచి,పందాలసమయంలో విక్రయిస్తుంటాడు. ఇదే క్రమంలో కోడిపుంజులను సిద్ధంచేసే క్రమంలో పక్కనే ఉన్న పోలవరం కుడికాలువలో కోడిపుంజులకు

- తరువాయి 2లో..





# వయో వృద్ధుల సంక్షేమ చట్టాన్ని పకడ్బందీగా నిర్వహించాలి





**ఏలూరు,మేజర్‌న్యూస్:**వయో వృద్ధుల సమాజానికి అమూల్యమైన సంపదని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు. ఏలూరు కలెక్టరేట్ లో వయో వృద్ధుల సంక్షేమ చట్టం 2007,నిబంధనలు 2011 ప్రకారం జిల్లా కమిటీ సమావేశం జిల్లా కలక్టర్ అధ్యక్షతన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2007 లో ప్రభుత్వం వయోవృద్ధుల సంరక్షణకు చట్టం అమల్లోకి తీసుకువచ్చిందన్నారు. 2011, 2022లో ఆ చట్టాన్ని మరింత పటిష్టంగా సవరించడం జరిగిందన్నారు. వయో వృద్ధుల అభ్యున్నతికి, వారి సమస్యల పరిష్కారానికి పలు సూచనలు,జిల్లాలో వయో వృద్ధుల పోషణ, సంరక్షణ చట్టం నిర్దేశానుసారం జిల్లా కలక్టర్ వారు సంబంధిత అధికారులకు దిశా, నిర్ధేశం చేశారు.

సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి డి. పుష్పమణి, విభిన్న ప్రతిభావంతులు వయోవృద్ధుల సంక్షేమ శాఖ సహాయ సంచాలకులు బి. రామ్ కుమార్ , ఏలూరు,నూజివీడు, జంగారెడ్డిగూడెం రెవెన్యూ డివిజినల్ అధికారులు అచ్యుత అంబరీష్, డిఆర్డిఏ పిడి ఆర్. విజయరాజు,జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డా. పాల్ సతీష్ కుమార్, జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా. ఎస్. శర్మిష్ట, జిల్లా వయో వృద్ధుల జిల్లా కమిటీ సభ్యులు తదితరులు హాజరయ్యారు.

## ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో నాలుగేళ్ల చిన్నారి శ్రేష్టన్విత

మొదటిపేజి తరువాయి

పాటువారి కుటుంబానికి, విద్యార్థి చదువుతున్న స్కూలుకు ఎంతో గర్వకారణమైంది. ఈ చిన్నారి ఇంత చిన్న వయస్సు లోనే ఎంతో ప్రతిభ కనపరిచింది. శ్రేష్టన్విత ప్రస్తుతం ఏలూరు జిల్లాలోని కైకలూరులో ఒక ప్రైవేటు పాఠశాలలో యు కె జి చదువుతుంది. ఈ చిన్నారి స్కూల్లో జరిగే ప్రతి ప్రోగ్రాంలో ఎంతో చురుకుగా పాల్గుంటుంది. నృత్యం,గానం, ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు వంటి కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొంటూ తన సహజమైన నైపుణ్యాలను ప్రదర్శిస్తోంది. అంతేకాకుండా, ఆమె చదువులోనూ అద్భుతమైన ప్రతిభ కనబరుస్తూ,తన తోటివారికి ఆదర్శంగా నిలుస్తోంది. తన తల్లితండ్రులు ఉద్యోగం చేస్తునప్పటి కూడా తమ పిల్లలతో సమయం గడుపుతూ ఆటల పాటల రూపంలో కొత్త విషయాలను నేర్పిస్తూ ఉంటారు. ఈ చిన్నారి ఇప్పటికే తెలుగు గుణింతాలు,దేశంలో ఉన్న రాష్ట్రాలు, వాటి రాజధానుల పేర్లు చక్కగా చెప్తుంది. అలాగే ఈ మధ్య కాలంలో ఈ పాప చేసిన ఒక వీడియో, ఆపద సమయంలో ఫోన్ చేయవలసిన నంబర్స్ చెప్పిన విధానం ఎంతో అబ్బురపరిచింది. ఈ పాప ప్రతిభకు కారణం ఆమె తల్లిదండ్రుల ప్రోత్సాహం, అనుకూలమైన వాతావరణం. వారు ఆమె ప్రతిభను గుర్తించి,అభివృద్ధికి అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించారు. శ్రేష్ఠన్విత విజయం చిన్నారుల సామర్థ్యాన్ని ప్రోత్సహించడం ఎంత ప్రాముఖ్యమో నిరూపిస్తోందని ఈమె భవిష్యత్తులో మరిన్ని ఘనతలు సాధించి, తన ప్రతిభతో దేశానికి,కుటుంబానికి మంచి పేరు తెచ్చుకోవాలని కుటుంబ సభ్యులు ఆశిస్తున్నారు. కాగా మా పెద్ద మనవరాలు ప్రతిభను ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్ గుర్తించడం మాకు ఎంతో గర్వంగా ఉంది. చిన్నప్పటినుంచి ఏది అయిన సరే చాలా త్వరగా నేర్చుకుంతుందని, తను ఇంకా మా పేరు నిలబెట్టి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని కోరుకుంటున్నామని తాతయ్య బుంగా సంజీరావు అమ్మమ్మ మేరి మనోహరం ఆకాంక్షించారు.

## వేయి రోజులకు చేరువగా ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు

**కాకినాడ, మేజర్ న్యూస్ :** హైదరాబాద్ మాదాపూర్‌లోని తెదేపా నాయకులు టి.డి. జనార్ధన్‌ను ఆయన ఆఫీసులో నారా లోకేష్ యువజన ఫౌండేషన్ అధ్యక్షుడు మండపాక సుబ్బు మర్యాదపూర్వకంగా కలిశారు. తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నారా లోకేష్ యువజన ఫౌండేషన్ ఏర్పరిచిన అన్నా ఎన్టీఆర్ జనార్ధన్ క్యారేజ్ 862 టు 1000 రోజుల క్యాలెండర్‌ను జనార్దన్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షులు మండపాక సుబ్బు, ప్రత్తిపాడు ఫౌండేషన్ అధ్యక్షులు అడపా జగదీష్ కుమార్, రూరల్ ఫౌండేషన్ అధ్యక్షులు మండపాక నాగబాబు, కాకినాడ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ కర్రి వీరబాబు, అవినాష్, టి.డి.జనార్దన్ మాట్లాడుతూ రాష్ట్రమంతట ఫౌండేషన్ ద్వారా చేస్తున్న కార్యక్రమాలు చాలా అభినందనీయమని, ఫౌండేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులందరికీ పార్టీ అండగా ఉంటుందని అన్నారు.

### వీధి కుక్కల దాడిలో గాయపడిన బాధితులకు రూ.10వేల ఆర్థిక సహాయం ఇవ్వాలి

**కాకినాడ, మేజర్ న్యూస్ :** కర్నూలు నగరంలో వీధికుక్కల దాడిలో గాయపడ్డ 36 మంది బాధితులకు కర్నూలు నగర పాలక సంస్థ ఆర్థిక నిధుల నుండి రాష్ట్ర పరిశ్రమల వాణిజ్య ప్రాసెసింగ్‌శాఖ మంత్రి టి.జె.భరత్ ఒక్కొక్కరికి రూ.10 వేల రూపాయల వంతున వైద్యం కోసం ఆర్థిక సహాయం అందజేశారని, అదే రీతిగా కాకినాడ సురేష్ నగర్ ఉద్యానంలో వీధి కుక్కల దాడిలో గాయపడిన మహిళకు, బాలునికి నగర పాలక సంస్థ ద్వారా ఆర్థిక సహాయం అందించాలని పౌర సంక్షేమ సంఘం కోరింది. కాకినాడ నగరంలో వీధి కుక్కలకు గతంలో సంతాన నియంత్రణ శస్త్ర చికిత్సలు చేపట్టిన కాంట్రాక్ట్ సంస్థకు బకాయిలు కూడా ఇవ్వడం లేదన్నారు. ప్రతి వీధిలోనూ 10 నుండి ప్రతిడివిజన్‌లోనూ 200కు తగ్గకుండా నగర వ్యాప్తంగా 10 వేల వీధి కుక్కలు సంచరిస్తున్న దుస్థితి వుందన్నారు.

# రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచిన ఏలూరు జిల్లా

**– జిల్లా యంత్రాంగం చేస్తున్న అవిరళ కృషికి దక్కిన గుర్తింపు**
**– పిజిఆర్ఎస్‌లో అందిన వినతుల్లో 98.50 ఆడిట్ పూర్తి**

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** రాష్ట్ర స్థాయిలో ప్రతి జిల్లా నుండి పరిష్కరించిన పిజిఆర్ఎస్ అర్జీల ఆడిట్‌లో అనగా ఫిర్యాదుదారుల సంతృప్తి స్థాయిని తెలుసుకోవడంలో రాష్ట్రంలో ఏలూరు జిల్లా ప్రథమ స్థానంలో నిలిచింది. జిల్లాలో పిజిఆర్ఎస్ లో అందిన అర్జీల్లో 2939 పరిష్కరించిన వాటిల్లో 2895 అర్జీలకు సంబంధించి పిర్యాదుదారుల సంతృప్తిస్థాయిని తెలుసుకోవడం జరిగింది. పరిష్కార తీరును క్షేత్రస్థాయిలో ఆడిట్ నిర్వహించి 98.50 శాతంతో ఏలూరు జిల్లా రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిచింది. ప్రజల నుంచి స్వీకరించబడిన వినతుల పరిష్కార నిమిత్తం సంబంధిత అధికారికి పిజిఆర్ఎస్ ఆన్ లైన్ పోర్టల్ ద్వారా పంపడం జరుగుచున్నది. సంబంధిత అధికారి క్షేత్రస్థాయిలో పర్యటించి ఫిర్యాదుదారుని సంప్రదించి నాణ్యమైన పరిష్కార నిమిత్తం పిర్యాదుదారుని సంతృప్తి అంతిమ ధ్యేయంగా సదరు పిర్యాదుదారుని అనుమతితో ముంగించడం జరుగుచున్నది. పరిష్కరించిన పిజిఆర్ఎస్ అర్జీల నాణ్యత పరిశీలన నిమిత్తం జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి వారి ఆదేశాలతో జిల్లాలో అత్యధికంగా పిర్యాదులు అందుతున్న రెవిన్యూ, పంచాయితీరాజ్, వైద్య ఆరోగ్యశాఖ, పోలీసు శాఖ, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, వ్యవసాయశాఖ,ఇతర శాఖలకు చెందిన తర్ఫీదు పొందిన ఉద్యోగులను పిజిఆర్ ఎస్ ఆడిట్ నిమిత్తం నియమించారు. జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి నేతృత్వంలో ప్రజా సమస్యల పరిష్కార వ్యవస్థ(మీకోసం) ద్వారా అర్జీల పరిష్కారంలో జిల్లా యంత్రాంగం సమర్ధవంతంగా పనిచేస్తుందనడానికి ఇదొక నిదర్శనం. ఈ సందర్భంగా పిజిఆర్ఎస్ నోడల్ అధికారి, ఏలూరు డిఎల్ డివో లక్ష్మిని సంబంధిత సిబ్బందిని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అభినందించారు.

## నేడు నీతి అయోగ్ బృందం జిల్లాలో పర్యటన

**ఏలూరు,మేజర్ న్యూస్ :** నీతి అయోగ్ బృందం గురువారం జిల్లాలో పర్యటించనుంది. ఉదయం 11.30 గంటలకు ఏలూరు రూరల్ మండలం వెంకటాపురం లో పర్యటిస్తారు. రైతులతో మాట్లాడుతారు. మ.1.00 నుంచి 2.00 గంటల మధ్య స్వయం సహాయక బృందాల తో మాట్లాడుతారు. మ.2.00 గంటలకు వట్లూరు లోని టిటిడిసి కు చేరుకుంటారు. భోజన విరామం అనంతరం జిల్లాలో పంట, పైరు, ఫలసాయం పంటలు, సాంప్రదాయాల పంటల స్థితిస్థాపకత యొక్క ఛాయాచిత్ర ప్రదర్శన, మరియు అంతర్జాతీయ వరి పరిశోధనా సంస్థ , జిఐజెడ్ తో కేర్ పరిశోధనా ప్రాజెక్ట్ ద్వారా ఇప్పటి వరకు సాధించిన లక్ష్యాలు, ఫలితాలపై వట్లూరు టిటిడిసిలో మధ్యాహ్నం 3.15 గంటల నుంచి 4.30 గంటల వరకు రైతులతో పరస్పర చర్చా కార్యక్రమంలో భారత పరివర్తనా జాతీయ సంస్థ(నీతి అయోగ్) సభ్యులు పాల్గొంటారు.

## కాలినడకన తిరుపతి చేరుకున్న పవన్ అభిమాని

మొదటిపేజి తరువాయి

అనంతరం తిరుపతి వస్తానని మొక్కుకున్న సత్యనారాయణ కుటుంబంలో ఇబ్బంది రావటంతో కొంత ఆలస్యం అయ్యింది. గత నెల 28న స్వగ్రామం తూర్పు తాళ్లు లో గ్రామస్తులు, మాజీ మంత్రి కొత్తపల్లి సుబ్బారాయుడు, స్థానిక ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ తదితరుల ఆశీస్సులు తీసుకుని కాలినడకన బయలుదేరాడు. ఈ నెల 7వ తేదీన పాదయాత్ర పూర్తయింది. తిరుపతి చేరుకున్నారు. 8వ తేదీన గరుడవాహనం,9వ తేదీన ఉదయం 4గం లకు దర్శనం కాలినడకన వెళ్లి వెంకటేశ్వర స్వామి దర్శించుకున్నారు. పది రోజులు పాటు నడచి వెళ్లి మొక్కు తీర్చుకున్నట్లు వెంటనే తిరిగి స్వగ్రామం బయలుదేరుతానని సూర్య ప్రతినిధితో సత్యనారాయణ ఫోన్ లోతెలిపారు.

## ముగ్గురి ప్రాణాలను బలి తీసుకున్న కోడిపుంజు

మొదటిపేజి తరువాయి

ఈత కొట్టిస్తూ, పందేలకు అనువుగా తయారు చేస్తుంటారు. వారి ఇద్దరి కమారులు మణికంఠ, సాకుమార్లు ప్రతిరోజు ఉదయం కోడిపుంజులను కాలువలోకి తీసుకెళ్ళి ఈత కొట్టిస్తున్నారు. దీనికోసం తమ్ముడు సాయికుమార్ తాడు పట్టుకుని కాలువ ఒడ్డున ఉండగా, అన్న మణికంఠ ఒక చేత్తో తాడును పట్టుకుని మరో చేత్తో కోడిపుంజును పట్టుకుని కాలువలోకి కోడిపుం జును ఈతకొట్టిస్తున్నాడు. ఈ క్రమంలో అన్న మణికంఠ కాలువతో జారిపడిపోగా కాలువపైనున్న తమ్ముడు అన్నను పట్టుకుందామని కాలువలోకి దిగి, అన్నతోపాటు నీటిలో మునిగాడు. ఇద్దరు కుమారులు నీటిలో మునిగిపోవడాన్ని గమనించిన తండ్రి వెంకటేశ్వరరావు కాలువలోకి దిగి, తానుకూడా నీటిలో మునిగిపోయాడు. పిల్లలు ఎంతకు రాకపోయేసరికి కాలువ గట్టుపైకి వచ్చిన తల్లి దేవి నీటిలో మునిగి పోతున్న భర్త, కుమారులను గమనించి, కేకలు వేయడంతో సమీపంలో పొలాల్లో ఉన్న రైతులు పచ్చి కాపాడడానికి ప్రయత్నించారు. తండ్రి. వెంకటేశ్వరరావు (45),పెద్దకుమారుడు మణికంం (15)ను నీటి నుంచి బయటకు తీసారు, కానీ అప్పటికే ఆ ఇద్దరు మృతిచెందారు. సాలు కుమార్ మృతదేహం కనిపించకలేదు. ఏలూరు అగ్నిమాపక సిబ్బంది కాలువలో గాలించి, సాయికుమార్ మృతదేహాన్ని వెలికి తీశారు. పంచనామా అనంతరం శవపరీక్షకు ముగ్గురి మృతదేహాలను ఏలూరు సర్వజన ఆస్పత్రికి తరలించారు.

## ఘనంగా సరస్వతి పూజలు

కాకినాడ, మేజర్ న్యూస్ ప్రతినిధి : సరస్వతీ నమస్తుభ్యం.. వరదే కామరూపిణి అంటూ వేల సంఖ్యలో చిన్నారులు ఒకేసారి చదువుల తల్లి సరస్వతిని పూజిస్తుంటే చూడముచ్చటగా అనిపించింది. కాకినాడ జిల్లావ్యాప్తంగా దేవీ ఆలయాలలో బుధవారం అమ్మవారి జన్మ నక్షత్రమైన మూలా నక్షత్రం సప్తమి తిథిని పురస్కరించుకుని నవరాత్రులలో భాగంగా సరస్వతీ పూజలు నిర్వహించారు.

# కొల్లేరుకు రెగ్యులేటర్ల నిర్మాణం చేపట్టాలి

**– ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.శ్రీనివాస్**



**ఏలూరు రూరల్,మేజర్ న్యూస్:** కొల్లేరుకు రెగ్యులేటర్ల నిర్మాణం వెంటనే చేపట్టాలని, కొల్లేరు భూములు ఉప్పు నీటి కయ్యలుగా మారకుండా చర్యలు చేపట్టాలని, కొల్లేరు వరదతో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బుధవారం ఏలూరు రూరల్ మండలం పరిధిలోని కలకుర్రు సమీపంలో పెదఎడ్లగాడి వద్ద ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు కొల్లేరును పరిశీలించారు. కొల్లేరు వరద ముంపు సమస్యలను రైతులను, కొల్లేటి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కె.శ్రీనివాస్ మాట్లాడుతూ ఇటీవల కొల్లేరుకు వరద నీరు పెద్ద ఎత్తున రావడంతో ఆక్వా రైతులు, వరి పంట రైతులకు తీవ్ర నష్టం జరిగిందని చెప్పారు. కొల్లేరు వరద ముంపు నివారణకు ప్రభుత్వాలు శాశ్వత చర్యలు చేపట్టాలని కోరారు. గతంలో ప్రభుత్వాలు ఏర్పాటు చేసిన మిత్రా, శ్రీరామ కృష్ణయ్య కమిటీలు అనేక సూచనలు చేసినా వాటి అమలుకు ప్రభుత్వాలు చర్యలు చేపట్టకపోవడం అన్యాయమని విమర్శించారు. కొల్లేరులోకి వచ్చిన నీరు సముద్రంలోకి, సముద్రంలోని ఉప్పునీరు కొల్లేరులోకి రాకుండా దుంపగడప,మొల్లపర్రు, పడితడకల వద్ద రెగ్యులేటర్ల నిర్మాణం చేపట్టాల్సి ఉన్నా ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. గత ప్రభుత్వం నిధులు కేటాయిస్తున్నట్లు ప్రకటించినా పనులు ప్రారంభించలేదన్నారు. ఇప్పటికైనా రెగ్యులేటర్ల నిర్మాణానికి నిధులు కేటాయించి పనులు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఘంటసాల పెద్దిరాజు, రాజేంద్రప్రసాద్ పలువురు రైతులు పాల్గొన్నారు.

# 11 వరకు మద్యం షాపుల దరఖాస్తులకు గడువు

**– 12, 13 తేదీలలో దరఖాస్తుల పరిశీలన**

**– 14వ తేదీన లాటరీ నిర్వహణ**



**భీమవరం,మేజర్ న్యూస్:** విభిన్న వర్గాల నుండి అందిన వినతుల మేరకు మద్యం షాపుల కోసం నిర్దేశించిన దరఖాస్తుల సమర్పణ గడువును ప్రభుత్వం అక్టోబరు 11 వరకు పొడిగించినట్లు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. అన్ లైన్తో సహ అన్ని విధానాలలో 11వ తేదీ రాత్రి 7.00 గంటలలోపు దరఖాస్తులు స్వీకరణ గడువు ముగుస్తుంద న్నారు. అక్టోబరు 12, 13 తేదీలలో దరఖాస్తుల పరిశీలన పూర్తి చేసి, 14వ తేదీ మద్యం షాపుల కోసం లాటరీ తీస్తారని తెలిపారు. అదే రోజు కేటాయింపు ప్రకియను పూర్తి చేస్తామని, అక్టోబరు 16 వ తేదీ నుండి నూతన మద్యం విధానాన్ని అనుసరించి ప్రవేటు మద్యం షాపులు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. జిల్లాలోని 175 మద్యం షాపులకు బుధవారం సాయంత్రం నాటికి సుమారు 3,200 దరఖాస్తులు అందినట్లు తెలిపారు. కాబట్టి ప్రతి దరఖాస్తుదారునికి లాటరీ నిర్వహించే ప్రదేశం, సమయం వివరాలు వారి మొబైల్ కు ఎస్ఎంఎస్ ద్వారా తెలియజేయాల్సి ఉంటుందని కలెక్టర్ సూచించారు. మద్యం దుకాణాలకు లాటరీ నిర్వహణ నిబంధనల మేరకు పటిష్టవంతంగా పారదర్శకంగా నిర్వహించాలని, అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ ఎక్సైజ్ అధికారులకు సూచించారు.

# ఎంపీడీఓని మర్యాదపూర్వకంగా కలిసిన ఉపాధి హామీ సిబ్బంది



**జీలుగుమిల్లి,మేజర్న్యూస్ :** జీలుగుమిల్లి మండలం మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా నూతనంగా బాధ్య తలు చేపట్టిన కోర్స వెంకటలక్ష్మిని ఉపాధి హామీ సిబ్బంది మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నూతన ంగా బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవోకి శుభాకాంక్షలు తెలుపుతూ సాలువాతో సత్కరించారు.

ఎంపీడీఓ వెంకటలక్ష్మి మాట్లాడుతూ మండలంలోని ఎక్కువ పని దినాలు కల్పించి మంచి పేరు తీసుకురావాలని ఉపాధి హామీ పనులు ప్రతి పంచాయతీ లో జరిగేలా చూడాలని సూచించారు. అలాగే ప్రభుత్వ ఆదేశాలమేరకు అందరూ పని చెయ్యాలి అని అన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధి హామీ ఏపీఓ జాన్ వెస్లీ,టీఏస్ బీవీవి సత్య నారాయణ, బి దుర్గ రావు బిఏవ్ టి జె వెంకన్నబాబు మరియు ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.

# అమ్మవారి కరుణ కటాక్షాలు ప్రజలందరి పై ఉండాలి

**– జనసేన పార్టీ ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు**



**ఏలూరు,మేజర్ న్యూస్:** పలు డివిజన్లో జరుగుతున్న దసరా శరన్నవరాత్రుల వేడుకల్లో పాల్గొన్న ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా అధికార ప్రతినిధి ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు అమ్మవారి కరుణ కటాక్షాలు ప్రజలందరి పై ఉండాలని ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా అధికార ప్రతినిధి ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు పేర్కొన్నారు. శ్రీ శ్రీ శ్రీ దేవి శరన్నవరాత్రులు మహోత్సవాల్లో భాగంగా 7వ రోజు బుధవారం మూల నక్షత్రం సందర్భంగా సరస్వతి దేవి అలంకారంలో కొలువుదీరిన సత్రంపాడులోని శ్రీశ్రీశ్రీ సౌభాగ్య లక్ష్మి అమ్మవారిని, నెహ్రూ నగర్ లో ఉన్న శ్రీ ఇంద్రకీలాద్రి అమ్మవారి దేవస్థానం, షిర్డీ సాయిబాబా మందిరం నందు జరుగుతున్న దసరా నవరాత్రులు మహోత్సవాల్లో ఆలయ కమిటీ వారి ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు. వీరికి ఆలయ అర్చక స్వాములు వేదమంత్రాలతో ఆశీర్వచనం అందజేయగా, ఆలయ కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికి అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,అధిక సంఖ్యలో భక్తులు, జనసేన పార్టీ జిల్లా ప్రోగ్రామింగ్ కమిటీ సభ్యులు కల్కి రమేష్, నాయకులు కన్న ప్రసాద్, రెడ్డి గౌరీ శంకర్, ఎట్రించి ధర్మేంద్ర,జనసేన రవి,ఇద్దుం చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# 100 రోజుల్లో నిర్ధేశించిన ఇళ్ల నిర్మాణాల లక్ష్యాలు

**– పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి ఆదేశం**



**ఏలూరు,మేజర్ న్యూస్ :** జిల్లాలో 100 రోజుల్లో నిర్దేశించన ఇళ్ల నిర్మాణాల లక్ష్యాలు ఖచ్చితంగా పూర్తిచే యాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధ వారం జిల్లాలో ఇళ్ల నిర్మాణాల 100 రోజుల యాక్షన్ ప్లాన్ ప్రగతిపై జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా గృహనిర్మాణ శాఖ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 100 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా రోజుకు కనీసం 54 ఇళ్లు నిర్మాణాలు పూర్తిచేయాలని స్పష్టం చేశారు. అదే విధంగా స్టేజ్ కన్వర్షన్ సంబంధించి బేస్ మెంట్ లెవల్, రూఫ్ లెవల్ తదితర స్థాయిల్లో పురోగతి ఉండాలన్నారు. యన్.టి.ఆర్. రూరల్ హౌసింగ్ కు సంబంధించి ఆయా ఇళ్ల పరిశీలన వారం రోజుల్లో పూర్తిచే యాలని ఆదేశించారు. ఇళ్ల నిర్మాణ అన్ని అంశాల్లోను జిల్లాను ముందంజలో ఉంచాలని సూచించారు. సమావేశంలో హౌసింగ్ పిడి జి. సత్యనారాయణ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఎస్సీ ఎస్టీ అభ్యర్థులకు డీఎస్సీ ఉచిత శిక్షణ

**ఏలూరు,మేజర్ న్యూస్ :** సాంఘిక, గిరిజన సంక్షేమ శాఖలు, ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము సంయుక్తంగా 5050 మంది ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు డీయస్సీ ఉచిత శిక్షణ ఇచ్చుటకు నిర్ణయించడం జరిగిందని జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ జెడి వి. జయప్రకాష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిక్షణ రాష్ట్ర వ్యాప్తంగా ఎంపిక చేయబడిన శిక్షణా సంస్థల యందు సాంఘిక, గిరిజన సంక్షేమ శాఖలు నిర్వహిస్తున్న స్టడీ సర్కిల్స్ నందు నిర్వహించ బడుతుందన్నారు. ఎంప్లాయిమెంట్ కోసం ధరఖాస్తు చేసుకొనే శిక్షణా సంస్థలు కనీసం గత రెండు డిఎస్ సి రిక్రూట్మెంట్ లకు కోచింగ్ ఇచ్చి ఉండాలి. గత డిఎస్ సి రిక్రూట్మెంట్ లో కనీసం 100మంది ఉపాధ్యాయులుగా ఉద్యోగాలను పొందియుండాలి. మరియు 3 సంవత్సరముల సరాసరి టర్నోవర్ కనీసం 40.00 లక్షల రూపాయలు ఉండాలి.డిఎస్సి శిక్షణా సంస్థలను ఎంప్యానెల్ చేయుటకు కావలసిన వివరములతో కూడిన ఆసక్తి వ్యక్తీకరణ (EOI Document No%. 757795)qT %APE-procurement portal (https://tender.apeprocurement.gov.in) నందు అప్లోడు చేయడం జరిగింది. ఆసక్తి ఉన్న శిక్షణా సంస్థలు ఇతర వివరాలకోసంEOI డాక్యుమెంటును07-10-2024 నుండి డౌన్లోడ్ చేసుకోవచ్చున్నారు.ధరఖాస్తుచివరి తేది:21-10-2024.

## ఆటో డ్రైవర్ల పై దౌర్జన్యం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి



ఏలూరు,మేజర్ న్యూస్: ఏలూరు నుండి తిరిగి వెళ్లే అప్పనవీడు స్టాండ్ ఆటో డ్రైవర్లను వట్లూరు ఇంజనీరింగ్ కాలేజీ వద్ద అడ్డగించి ప్రయాణికులను దించేస్తున్న నగరబోయిన లీలా కృష్ణ అతని అనుచరులపై చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు ఆర్ లింగరాజు, డిఎన్విడి ప్రసాద్ డిమాండ్ చేశారు. గత 20 రోజులుగా అప్పనవీడు నుండి ఏలూరు వచ్చి తిరిగి వెళ్లే ఆటో డ్రైవర్లను అడ్డగించి దౌర్జన్యానికి పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని ఏలూరు 3 టౌన్ సిఐకి, ఏలూరు డిఎస్పికి విన్నవించిన ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పన వీడు ఆటో డ్రైవర్లు సిఐటియు యూనియన్ ని వదిలి తమ యూనియన్ లో చేరాలని లేని పక్షంలో మరిన్ని ఇబ్బందులకు గురి చేస్తామని బెదిరించిన వారిపై చర్యలు తీసుకోవాలని కంప్లయింట్ ఇచ్చిన పోలీసు అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఈ విషయాలన్నీ వినతిపత్రం ద్వారా ఏలూరు జిల్లా ఎస్పీకి,ఏలూరు జిల్లా కలెక్టర్ కి తెలియపరుస్తామని తెలిపారు.

# ధాన్యం కొనుగోళ్ళ ఏర్పాట్లకు సంసిద్ధత కావాలి

**– అధికారులకు జేసి టి.రాహుల్ కుమార్ రెడ్డి దిశానిర్దేశాలు**



**పెనుగొండ,మేజర్ న్యూస్:** ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోలు ఏర్పాట్లకు అధికారులు అన్ని విధాల సంసిద్ధత కావాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అధికారులకు దిశానిర్దేశాలు చేశారు.బుధవారం పెనుగొండ మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరం నందు ఖరీఫ్ సీజన్ ధాన్యము కొనుగోలు ఏర్పాట్లపై రెవిన్యూ, వ్యవసాయ శాఖలు, పరపతి సంఘాలు, రైస్ మిల్లర్స్‌తో మండల స్థాయిలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమమునకు జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ 2024–25 రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయుటకు అధికారులు అన్ని విధాలుగా సంసిద్ధత కావాలని అన్నారు. రైతులు వద్దనుండి ధాన్యం కొనుగోలుకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేసేందుకు ఏర్పాట్లను ముందుగానే చేసుకోవాలన్నారు. దీనికి సంబంధించిన గన్ని బ్యాగ్స్ ను మిల్లర్ నుండి ముందుగా సేకరించుకుని రైతు సేవా కేంద్రాలకి చేర్చి భద్రపరుచు. కోవాలన్నారు. రైస్ మిల్లర్స్ అందరూ రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని వెంటనే తీసుకోవాలని వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని రైస్ మిల్లర్స్‌కు సూచించారు. మిల్లర్లు ఎటువంటి ఆటంకాలు రైతులును పెట్టకుండా ధాన్యం తేమ పరీక్షను కరెక్టుగా నిర్వహించాలని సంబంధించిన శాఖల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ జి.అనితాకుమారి, మండల వ్యవసాయ అధికారి పి.స్పందన, ఎం.ఎల్.ఓ కె.రాధాకృష్ణ, ఎంపీడీవో పి.సూర్యనారాయణ మూర్తి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గురు మున్సిపల్ కో - అప్షన్ సభ్యుల ఏకగ్రీవ ఎన్నిక

**– అభినందించిన మేయర్, కౌన్సిల్ సభ్యులు**



**ఏలూరు,మేజర్ న్యూస్:** నగర అభివృద్ధి సంక్షేమ పథకాల అమలులో కౌన్సిల్ సభ్యులు తమ వంతు కృషి చేయాలని నగర మేయర్ షేక్ నూర్జహాన్ పిలుపునిచ్చారు. ఏలూరు నగరపాలక సంస్థలో ముగ్గురు కోఆప్షన్ సభ్యులు తమ వ్యక్తిగత కారణాల వలన కో ఆప్షన్ పదవికి రాజీనామా చేశారు. వరి స్థానంలో అర్హత కలిగిన వారు దరఖాస్తు చేసుకునే అవకాశాన్ని మున్సిపల్ కౌన్సిల్ ప్రకటించింది. ఆ ప్రకటన ప్రకారం ముగ్గురు అభ్యర్థులు తమ అర్హతను ప్రకటిస్తూ దరఖాస్తులు చేసుకున్నారు. దీనిపై బుధవారం ఏలూరు నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరం నందు నగర మేయర్ షేక్ నూర్జహాన్ అధ్యక్షతన కార్పొరేషన్ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో తొలుత రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం వివిధ కార్పొరేషన్, మున్సిపల్ కార్యాలయాలలో పనిచేసిన ముగ్గురు అధికారులు బదిలీపై ఏలూరు నగరపాలక సంస్థలో బాధ్యతలను చేపడుతున్న సందర్భంగా వారిని రాజేంద్ర కృష్ణ,సురేంద్ర బాబు, ఎండి రజాక్ కౌన్సిల్ సభ్యులకు పరిచయం చేశారు. అనంతరం కోఆప్షన్ సభ్యుల దరఖాస్తుల నగరపాలకసంస్థ కార్యదర్శి షిరాజ్ ఉద్దీన్ వివరాలను వెల్లడించారు. ఆ వివరాల ప్రకారం మాజీ కౌన్సిలర్ కొల్లేపల్లి రాజు తన ప్రతిపాదనను ప్రకటించగా 28వ డివిజన్ కార్పొరేటర్ తంగిరాల అరుణ సురేష్ ఆ ప్రతిపాదనను ఆమోదించారు. అనంతరం మాజీ కౌన్సిలర్, మాజీ డిప్యూటీ మేయర్ చోడే వెంకటరత్నం తన ప్రతిపాదనను ప్రకటించగా 2 వ డివిజన్ కార్పొరేటర్ వంకదారు ప్రవీణ్ కుమార్ ఆ ప్రతిపాదనను ఆమోదించారు. తదుపరి 3వ డివిజన్ మాజీ కార్పొరేటర్ జాలా సుమతి ప్రతిపాదనను 29వ డివిజన్ కార్పొరేటర్ నాయుడు సోము శారద బలపరిచారు. అనంతరం మిగిలిన కౌన్సిల్ సభ్యులు తమ అభ్యర్థిత్వాలను తెలియజేయడంతో ముగ్గురు కో ఆప్షన్ సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కో ఆప్షన్ సభ్యులను నగర మేయర్ షేక్ నూర్జహాన్ శాలువా, పూలమాలలతో సత్కరించారు. ప్రమాణ స్వీకార కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, కౌన్సిల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులతో సామూహిక కుంకుమార్చన



**కైకలూరు,మేజర్ న్యూస్:** చదువుల తల్లి సరస్వతీదేవి తన చల్లని ఆశీస్సులను చిన్నారులందరికీ అందించాలని, అమ్మ దయతో చిన్నారులంతా మంచి విద్యాబుద్ధులు నేర్చుకుని జీవితంలో ఉ న్నతమైన స్థితికి చేరుకోవాలని పలువురు పెద్దలు ఆకాంక్షించారు. కైకలూరు వైఎస్ఆర్ కాలనీ (కరకట్ట)లో విజయదుర్గ అమ్మవారి ద్వితీయ వార్షిక దేవీశరన్నవరాత్రి ఉత్సవాలను వైభవంగా నిర్వహిస్తున్నారు. దసరా ఉత్సవాల్లో భాగంగా బుధవారం అమ్మవారు చదువులతల్లిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఉత్సవ పందిరిలో చిన్నారులతో సామూహిక సరస్వతి పూజ, కుంకుమార్చన నిర్వహించారు. అర్చకస్వామి యాజ్ఞకత్వంలో సుమారు 130మంది చిన్నారులు అమ్మవారికి కుంకుమార్చన చేశారు. ఈ సందర్భంగా గొర్తి రాధాకృష్ణ,చావలి శంకర్ శాస్త్రి, జొన్నలగడ్డ నాగరాజు, కత్తుల శ్యామలరావు కుమారుడు రామకోటేశ్వరరావు (పండు), సన్నీ, ప్రసంగి శ్రీకాంత్, పిజెఎస్ మల్యాద్రి, గుర్రం శ్యామ్, కురేళ్ళ కిషోర్, గుడివాడ గోపాల్, సుధామ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు ప్రొఫెసర్ సుధాబత్తుల విజయ కుమార్, కైకలూరు విహెచ్పి అధ్యక్షులు చింతల బాబూరావు, జనసేన ఐటీ కోఆర్డినేటర్ కడిమి శివబాబు తదితరులు అందించిన నోటు పుస్తకాలు, పెన్నులు, బాక్సులు, పెన్సిల్స్, స్కేల్స్, ఎరేజర్లను పూజలో పాల్గొన్న చిన్నారులకు అందించారు. అలాగే, నిత్య పూజల్లో భాగంగా పెద్ద సంఖ్యలో మహిళాభక్తులు పాల్గొని అమ్మవారికి సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. దాతల సాయంతో ప్రసాద వితరణ చేశారు.

## సరస్వతీ దేవి అలంకారంలో అమ్మవారు



**ద్వారక తిరుమల,మేజర్ న్యూస్:** చిన్న వెంకన్న ఆలయ ఉపాలయం మైన కుంకుళ్ళమ్మవారి ఆలయంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. నవరాత్రుల్లో భాగంగా ఏడవరోజు బుధవారం అమ్మవారు సరస్వతీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారి జన్మ నక్షత్రం మూలా నక్షత్రం కావడంతో వేకువ జాము నుండి ఆలయంలో మహిళలా భక్తులు పోటేత్తారు.

## పారిశుద్ధ్య కార్మికులకు పనిముట్లు అందజేయాలి - కమిషనర్



నరసాపురం,మేజర్ న్యూస్ : మున్సిపల్ పరిధిలో వివిధ వార్డులలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు పనిముట్లు, ఆరోగ్య పరిరక్షణకు అవవసరమైన వస్తువులను సకాలంలో అందజేయాలని మున్సిపల్ కమిషనర్ యం అంజయ్య అధికారులకు ఆదేశించారు.బుధవారంస్థానిక 6వ వార్డులో ఆయన పర్యటించారు.ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ డ్రైన్ ఎప్పుడూ క్లీనింగ్ ఉంచాలని , ప్రతిరోజు వార్డుల్లో ఫాగ్గింగ్ చేయించాలన్నారు. డ్రైన్‌లో సిల్ట్ తీసిన తరువాత ఎమ్.ల్ ఆయిల్ చల్లించాలని, బ్లీచింగ్,సున్నం కలిపి తడిచెత్త తీసిన చోట చల్లించాలని శానిటేషన్ సిబ్బందిని ఆదేశించారు, ఈకార్యక్రమ ంలో కౌన్సిలర్ పతివాడ పద్మ,మున్సిపల్ సిబ్బంది సానిటరి ఇన్స్పెక్టర్ ప్రసాద్ కిషోర్ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి తక్కువ ధరకు నిత్యావసర సరుకులు

– రైతు బజారు,బహిరంగ మార్కెట్‌లలో లభ్యం

: జాయింట్ కలెక్టర్



ఏలూరు, మేజర్ న్యూస్: ఏలూరు జిల్లానందలి ప్రజల సౌకర్యార్థం బహిరంగ మార్కెట్లో తినదగిన పామ్ ఆయిల్, సన్ ఫ్లవర్ నూనెలు, టమాట, ఉల్లిపాయలు అధిక ధరలు ఉన్నందున ప్రభుత్వం వారు ప్రజలకు వినియోగం నిమిత్తం హెూల్ సేల్ వ్యాపారులతో బుధవారం కలెక్టరేట్‌లోని గౌతమీ సమావేశ మందిరంలో సమావేశం ఏర్పాటుచేశారు. ఈ సమావేశంలో తినదగిన నూనెల ధరలు క్రమబద్ధీకరణ చేయమని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయగా హెూల్ సేల్ వ్యాపారులతో అనగా ఛాంబర్ ఆఫ్ కామర్స్ , నూనె వర్తకులు , దాల్ మర్చంట్స్ అసోసియేషన్ , వెజిటబుల్ హెూల్ సేల్ రిటైల్ వ్యాపారస్తులతో తక్కువ ధరలకు సరుకులను అమ్మడానికి నిర్ణయం తీసుకోవడం జరిగిందని జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి తెలిపారు. వీటిలో టమాటాలు ఒక కిలో రూ. 50 లు, ఉల్లిపాయలు కర్నూల్ రకము ఒక కిలో రూ.38 లు, సన్ ఫ్లవర్ గోల్డ్ డ్రాప్ (లీటరు) రూ. 127 లు, పామ్ ఆయిల్ (850 గ్రాములు) ప్రియా గోల్డ్, కుప్పాలు, ఫస్ట్ క్లాస్ బ్రాండ్లు రూ. 120 లకు జిల్లా లోని రైతు బజారు లు మరియు బహిరంగ మార్కెట్ల లోని అన్ని నూనె దుకాణాల్లో మరియు సూపర్ మార్కెట్‌లలో గురువారం నుండి వినియోగదారులకు అమ్మడానికి ఏర్పాట్లు చేయడమైనదన్నారు. పైన తెలిపిన విధముగా ఒక కుటుంబము ఒక కిలో టమాటాలు పొందడానికి మాత్రమే అర్హులు. వారు ఆధార్ లేదా రేషన్ కార్డు వివరాలు సమర్పించి పొందవచ్చన్నారు.

# మీరా గ్రంథాలయంలో కంప్యూటర్ శిక్షణ ప్రారంభం




నరసాపురం,మేజర్ న్యూస్ : మీరా స్మారక గ్రంథాలయం, భగత్ సింగ్ సేవా విజ్ఞాన కేంద్రం నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కాలేజ్ వైస్ ప్రిన్సిపల్ గోపీచంద్, వైన్ కాలేజ్ మాజీ ప్రిన్సిపల్ పొన్నాడ సుబ్రహ్మణ్యంలు అన్నారు. స్థానిక స్థానిక మీరా గ్రంథాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన ఉచిత కంప్యూటర్ శిక్షణ కేంద్రాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రంథాలయ విజ్ఞాన కేంద్రం కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత కుట్టు మిషను పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యే విధంగా బుక్స్ రీడింగ్ హాల్ తో పాటు ఉచిత కంప్యూటర్ శిక్షణ ప్రారంభించడం గ్రంథాలయ నిర్వహణ కమిటీ మంచి సేవా దృక్పథంతో దాతల సహకారంతో చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని కొనియాడారు.

అనంతరం గ్రంథాలయ నిర్వహణ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు కవురు పెద్దిరాజు, ముచ్చర్ల త్రిమూర్తులు మాట్లాడుతూ ఈ గ్రంథాలయం ప్రారంభం నుండే విజ్ఞానాన్ని అందిస్తూ బుక్సని అందుబాటులో ఉంచామన్నారు.దాతల సహకారంతో ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని గతంలో ప్రారంభించమన్నారు. ప్రస్తుతం స్వర్ణాంధ్ర విద్యాసంస్థల సౌజన్యంతో ఉచిత కంప్యూటర్ శిక్షణను ప్రారంభించామన్నారు. విజ్ఞాన కేంద్రం నిర్వహణకు పొన్నాడ సుబ్రహ్మణ్యం వారి సతిమణి పద్మావతి ఆర్థిక సహకారాన్ని, విలువైన బుక్స్ ని అందజేశారన్నారు. ఈ ఉచిత కంప్యూటర్ శిక్షణకు టీచరుగా ఉమెన్స్ కాలేజ్ అధ్యాపకులు గుత్తులు సాగర్ శిక్షణ ఇస్తున్నారు అన్నారు. కుట్టు శిక్షణా టీచర్ ఝాన్సీ విజ్ఞాన కేంద్ర నిర్వహణ కమిటీ సభ్యులు కవురు నరసింహస్వామి, నోములకొండ, తెలగం శెట్టి సత్యనారాయణ, గుబ్బల చిన్ని,పొగాకు నారాయణరావు, కడలి రవి, గుబ్బల వెంకటేశ్వరరావు, ఎండి జాన్,సిర్రా నాని బాబు తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతీదేవి జ్ఞానానికి ప్రతీక

**– ఆలయ ప్రధానార్చకులు శిష్టా శేషగిరి మణికంఠశర్మ**



**పెనుగొండ,మేజర్ న్యూస్:** శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పెనుగొండ వాసవి శాంతి దామ్ క్షేత్రంలో వాసవి మాత బుధవారం సరస్వతిదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు.సరస్వతీ దేవి నామస్మరణతో వాసవి శాంతి ధామ్ క్షేత్రం మారుమోగింది. మూలా నక్షత్రం సరస్వతీ పూజ మహోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.వీరందరికీ ట్రస్ట్ అధ్యక్షులు డాక్టర్ గోవిందరాజులు దంపతులు పుస్తకము, పెన్, పెన్సిల్ పలు రకాల వస్తువుల్ని ప్రసాదరూ పంలో అందజేశారు. ఆలయ ప్రధానార్చకులు శిష్టా శేషగిరి మణికంఠ శర్మ మాట్లాడుతూ నవరాత్రి ఉత్సవాల్లో మూలా నక్షత్రం రోజున చేసే ఈ అలంకారానికి ఎంతో ప్రాధాన్యం ఉంది. జ్ఞాన ప్రదాత సరస్వతీదేవి జన్మ నక్షత్రం మూల. వాక్కు, బుద్ధి, విజ్ఞానం, కళలు%ొ% సకల విద్యలకు సరస్వతి అధిష్ఠాన దేవత.విద్య, సంగీతం, నృత్యం వంటి కళలూ ఈ అమ్మ అనుగ్రహం వల్లే కలుగుతాయి. వ్యాసుడు, యాజ్ఞవల్క్యుడు, వాల్మీకి లాంటి ఎందరో మహర్షులు ఈ తల్లిని ప్రసన్నం చేసుకుని మహోన్నతమైన కావ్యాలను రచించారు. విద్య ఏదైనా సరస్వతీదేవి జ్ఞానానికి ప్రతీక అని అన్నారు.రాజమండ్రి శ్రీ లలిత ఐశ్వర్యాంబికా నృత్య క్షేత్రం వారిచే కూచిపూడి నృత్య ప్రదర్శన నిర్వహించారు.

# వధువును ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు



జీలుగుమిల్లి,మేజర్ న్యూస్: మండలంలోని పి.రాజవరం గ్రామానికి చెందిన వైసిపి నాయకులు మొడియం బాబురావు కుమార్తె వివాహానికి హాజరైన పోలవరం మాజీ శాసనసభ్యులు తెల్లం బాలరాజు వధువు అనూష ను ఆశీర్వదించారు. వివాహానికి వచ్చిన పరిసర ప్రాంతాల ప్రజలను ఎలా ఉన్నారు అంటూ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వివాహ వేడుకలో ఉల్లాసంగా గడిపారు. ఈ సందర్భంగా బాలరాజు మాట్లాడుతూ రాబోయే ఎన్నికలలో వైసీపీ విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. వీరితోపాటు సొసైటీ మాజీ చైర్మన్ బోధ శ్రీనివాసరెడ్డి, వైసీపీ నాయకులు శ్యామల సుబ్బారెడ్డి, సూరిశెట్టి ఏసుబాబు, పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పల్లె పండుగ వారోత్సవాలకు ప్రణాళిక సిద్ధం

**– 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకు విజయవంతం చేయాలి**



**ఏలూరు,మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పల్లె పండుగ వారోత్సవాలను సంబంధిత అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి ఆదేశించారు బుధవారం కలెక్టర్ క్యాంప్ ఆఫీసులో ఈనెల 14వతేదీ నుండి 20వ తేదీ వరకు జిల్లాలో చేపట్టిన పల్లె పండుగ వారోత్సవాలకు సంబంధించిన అంశాలపై జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి టెలీ కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలోని అధికారుకతో దిశా, నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ కుటుంబాలకు నివాసం ఉంటున్న గ్రామాలలో ఏడాదిలో కనీసం 100 రోజులు వేతన ఉపాదికల్పించడం చేయాలని తెలిపారు.

పనికోరిన 15 రోజుల్లో పనిని పొందే హక్కు కల్పించాలని పేర్కొన్నారు. నివాస గృహానికి 5 కిలోమీటర్ల కంటే ఎక్కువ ఉన్నట్లయితే రోజు కూలికి అధనంగా 10 శాతం వేతనం ఇవ్వాలని తెలిపారు. పని ప్రదేశాల్లో వేతన జీవులు మరణించినా, లేదా పూర్తి అంకవైకల్యానికి గురైనా ఆ కుటుంబానికి నష్టపరిహారం అందించాలన్నారు.

ఆగస్టు, 23వ తేదీన ఏలూరు జిల్లాలో ఒకే రోజున నిర్వహించిన గ్రామ సభలలో తీర్మానించిన పనులన్నింటికి పూర్తి చేయాలని అన్నారు. టెలీకాన్ఫరెన్స్‌లో జెడ్పి సిఇఓ కె.ఎస్.ఎస్. సుబ్బారావు, డిపివో కె.అనురాధ,డ్వామా పిడి కె.వెంకట సుబ్బారావు,డిఎల్ డివో లు,డిఎల్ పివో లు, యంపిడివోలు, ఈవోపిఆర్డి లు తదితరులు పాల్గొన్నారు.

# సేవా సంస్థలకు 'గ్లోబల్ సపోర్ట్' బియ్యం పంపిణీ






**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్ :** గ్లోబల్ సపోర్ట్ ఆర్గనైజేషన్ ఫౌండర్ త్రికళ ఆధ్వర్యంలో నెలవారి బియ్యం పంపిణీ కార్యక్రమం జరిగింది. బుధవారం తాడేపల్లిగూడెం జీవన సంధ్య వృద్ధాశ్రమానికి 200 కేజీలు, లార్డ్ ఆఫ్ లైఫ్ చిల్డ్రన్ హొూమ్ కి 150 కేజీలు, అలాగే నిడదవోలు కుష్టు రోగుల కాలనీ వారికి 300 కేజీలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి హార్దిక సహకారం వాణి అందించారు. ట్రస్టీ చెన్నా జనార్ధన్ రావు మాట్లాడుతూ ప్రతినెల ఈ కార్యక్రమానికి సహకరిస్తున్న వాణికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దుర్గ ప్రసాద్,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతి దేవిగా శ్రీశ్రీశ్రీ జగదాంబ అమ్మవారు భక్తులకు దర్శనం

**– మూల నక్షత్రంలో చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించిన పండితులు**



**జీలుగుమిల్లి,మేజర్ న్యూస్ :** జీలుగుమిల్లిలో వేంచేసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ జగదాంబ అమ్మవారి ఆలయంలో దేవి నవరాత్రుల్లో ఏడవ రోజు సరస్వతి దేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని దర్శించుకున్న భక్తులు ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో చిన్నారులకు పాఠ్య పుస్తకాలను, పెన్నులు ఆలయ కమిటీ సభ్యులు కోలాధర్మరాజు ఆధ్వర్యంలో అందజేశారు. చిన్నారులకు ఆలయ అర్చకులు చిరంజీవి శర్మ ఆధ్వర్యంలో సరస్వతీ పూజ కార్యక్రమం నిర్వహించి అక్షర అక్షభ్యాసాన్ని చిన్నారులతో చేయించారు. చిన్నారులు తల్లిదండ్రులు చిన్నారులతో ఆలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఆలయ కమిటీ చైర్మన్ కొండపల్లి ప్రసాద్ కమిటీ, కుందేటి సత్యనారాయణ, కోరుకొండ రామకృష్ణ, లక్ష్మీపతి,కలపాలశ్రీను,ఆలయ అర్చకులు పురిగళ్ళ దుర్గాప్రసాద్, కక్కిరాల మురళి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చిన్నారులతో వైభవంగా సరస్వతి పూజలు



ఏలూరు,మేజర్ న్యూస్: స్థానిక కొత్తపేటలో వేంచేసి ఉన్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో దసరా మహోత్సవ భాగంగా ఆలయ మహిళా కమిటీ నిర్వాహవరాలు వెన్నెల కోట శ్రీనివాస్ హేమ లత ఆధ్వర్యంలో సరస్వతి పూజ అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమంలో బాల బాలికలతో పలకల పైన పుస్తకాల పైన ఓం అనే అక్షరంతో పూజను ప్రారంభింపజేశారు. అరిటాకు పైన బియ్యం పోసి పసుపు,కుంకుమ, పువ్వులు, గంధము, అక్షింతలతో, దీప,ధూప నైవేద్యములతో వేద మంత్రాలతో సరస్వతి పూజ నిర్వహించారు.అర్చ కులు ప్రకా షాచార్యులు ఆలయానికి విచ్చేసిన విద్యార్థుల తల్లిదండ్రులతో, భక్తులతో అష్టోత్తర శతనామ ప్రత్యేక పూజ లను నిర్వహించి తీర్థ ప్రసాదాలను వితరణ చేశారు.శారదా నవ రాత్రుల్లో ప్రతిరోజు అంగరంగ వైభవంగా పూజలను నిర్వహిస్తున్న మహిళ భక్త బృందాన్ని అభినందిస్తూ,వారికి సహకరిస్తున్నగొంతిన రామకృష్ణను శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి జానకి రామాంజనేయ గౌరీ శంకర సాయి మందిరం అభివృద్ధి కమిటీ సభ్యులు,డివిజన్ పెద్దలు అభి నందనలు తెలిపారు.

# మైనర్ బాలికను గర్బవతిని చేసిన యువకుడిపై చర్య

- కేసు నమోదు చేయకుండా
ఉన్న దెందులూరు ఎస్ఐ పై విచారణకు డిమాండ్
- ఐజీ అశోక్ కుమార్‌కు ఎమ్మెల్యే చింతమనేని ఫిర్యాదు



**దెందులూరు,మేజర్ న్యూస్:** మండలానికి చెందిన బాలికపై 5నెలలుగా అత్యాచారం చేసి గర్భవతిని చేసిన ద్వారకా తిరుమల మండలం మల్లసాని కుంట గ్రామానికి చెందిన నిందితుడు సహా అతని కుటుంబ సభ్యులపై చర్యలు కోరుతూ బుధవారం సాయంత్రం ఏలూరు రేంజ్ ఐజీ అశోక్ కుమార్ ను ఆయన క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబంతో కలిసి వినతిపత్రం అందచేసిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్. మైనర్ పై అత్యాచార ఘటనలో బాధితులకు ఇకపై మీరైనా న్యాయం చేయండి - ఫిర్యాదు చేసి నెల రోజులు గడుస్తున్న కేసు నమోదు చేయకుండా మైనర్ అత్యాచార ఘటనను నీరు గార్చేలా ప్రయత్నిస్తున్న దెందులూరు ఎస్సై స్వామి పై తక్షణమే చర్యలు తీసుకోండి - బాలికపై అత్యాచారం చేసి, నిందితుడు సహా అతని కుటుంబ సభ్యులు బెదిరింపులకు గురి చేస్తుంటే బాధితురాలికి భద్రత కల్పించాల్సిన పోలీసులు ఇంతలా నిర్లక్ష్యం ప్రదర్శిస్తే ప్రభుత్వం మీద,పోలీస్ వ్యవస్థ ప్రజలకు ఏమని నమ్మకం ఉంటుంది? మాయ మాటలతో మోసం చేసి మైనర్ పై గడిచిన 5 నెలలుగా లైంగిక దాడి చేసి గర్భవతిని చేసి, బెదిరింపులకు గురి చేస్తున్న నిందితుడు, అతనికి సహకరించిన కుటుంబ సభ్యులపై తక్షణమే పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి అరెస్టు చేయండి అని ఏలూరు రేంజ్ ఐజీ అశోక్ కుమార్ ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కోరారు. మైనర్ అత్యాచార ఘటనపై గత నెల లోనే దెందులూరు పోలీస్ స్టేషన్లో బాధితులు ఫిర్యాదు చేసిన కూడా కేసు నమోదు చేయకుండా అత్యాచార ఘటనను నీరు గార్చేల ప్రయత్నించిన ఎస్సై స్వామి నిర్లక్ష్యం పై తక్షణమే విచారణ చేసి శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ఐజి అశోక్ కుమార్ ను కోరారు.

# సమిష్టి నిర్ణయాలతో ఏలూరు అభివృద్ధి

- నూతన కో - ఆప్షన్ సభ్యులను అభినందించిన ఎమ్మెల్యే బడేటి



**ఏలూరు,మేజర్ న్యూస్ :** స్నేహపూర్వక వాతావరణంలో మాత్రమే ఏలూరు వాస్తవికాభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే బడేటి చంటి అభిప్రాయపడ్డారు. ఆ దిశగా సమర్ధవంతమైన పాలనకు మరింత ప్రేరణ కలిగించేలా సమిష్టి చర్యలకు శ్రీకారం చుట్టానని స్పష్టం చేశారు. ఏలూరు పవర్‌పేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన మీడియా భేటీలో ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా అధికారం చేపట్టిన తర్వాత ఏలూరు నగర పాలక సంస్థలో నూతనంగా చేపట్టిన పరిపాలనా పరమైన మార్పులపై స్పష్టతనిచ్చారు. అనుభవానికి పట్టం కట్టాలనే ఆలోచనతోనే గతంలో ఉన్న పాలకవర్గంలోని కో - ఆప్షన్ సభ్యుల స్థానంలో టిడిపికి చెందిన ముగ్గురికి ఆ పదవులు కేటాయించామన్నారు. అనంతరం పాలకవర్గం సమావేశంలో వారు ఏకగ్రీవంగా ఎన్నికవ్వడంపై సంతోషం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే వారికి అభినందనలు తెలిపారు. రానున్న కాలంలో ఏలూరు ను మరింత అభివృద్ధి చేస్తానని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు, టిడిపి నగరాధ్యక్షులు పెద్దిబోయిన శివప్రసాద్, కో - ఆప్షన్ సభ్యులు చోడే వెంకటరత్నం, కొల్లేపల్లి రాజు, జాలా సుమతి, ఎస్సెమ్మార్ పెదబాబు, టిడిపి నాయకులు బొద్దాని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సభ్యత్వ నమోదు వేగవంతం చేయాలి


- ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్



**లింగపాలెం,మేజర్ న్యూస్:** టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో శాసన సభ్యులు సొంగ రోషన్ కుమార్ పాల్గొన్నారు.ధర్మాజీగూడెం గ్రామంలో టిడిపి సభ్యత్వ నమోదు ప్రక్రియలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే రోషన్ కుమార్ మాట్లాడుతూ నియోజకవర్గంలో మొదటి సభ్యత్వ నమోదు తాను చేసుకున్నట్టు తెలిపారు.రాష్ట్రంలో 5 నియోజకవర్గాలలో పైలెట్ ప్రాజెక్టుగా చింతలపూడి నియోజకవర్గం ఒకటి ఎంపికైందని వివరించారు. టిడిపి సభ్యత్వం నమోదు ప్రక్రియ చింతలపూడి నియోజకవర్గం మొదటి స్థానంలో ఉండాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. సభ్యత్వ నమోదు ప్రక్రియను గ్రామ పార్టీ అధ్యక్షులు వేగవంతం చేయాలని కోరారు.

# అంగన్వాడి కేంద్రాల్లో లోపం లేకుండా సేవలు

- జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి



**ఏలూరు,మేజర్ న్యూస్ :** బేటీ బచావో.. బేటీ పడావో కార్యక్రమాల్లో అవగాహన కార్యక్రమాలు సమన్వయంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులతో సమీక్షా సమావేశం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించారు. ఈ సమీక్షలో ప్రాజెక్ట్ డైరెక్టర్ కె. పద్మావతి, జిల్లా సి.డి.పి.ఓ.,లు పర్యవేక్షకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బేటి బచావో బేటి పడావో కార్యక్రమాలలో అవగాహన కార్యక్రమాలు సమన్వయంగా నిర్వహించాలన్నారు. దానికి సంబంధించిన బిల్స్ ఎప్పటికప్పుడు వినియోగించుకోవాలి అన్నారు. లోప పోషణ నివారణ కొరకు లోప పోషణ పిల్లలను గుర్తించి వారికి ప్రత్యేక ప్రణాళిక వేసుకోవాలని ఆదేశించారు. ప్రతి అంగన్వాడి కేంద్రంలో పోషణ వాటిక ఏర్పాటు చెయ్యాలని, ఈనెల 14వ తేదీ నుండి 20వ తేదీ లోపు అన్ని కేంద్రాలలో మొక్కలు నాటాలని ఆదేశించారు. పూర్వ ప్రాథమిక విద్య, కార్యక్రమాలు బలోపేతం చెయ్యాలని, అన్ని కేంద్రాలలో సిలబస్ ప్రకారం కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. అంగన్వాడి కేంద్రంలో వున్న ఖాళీలు పూరించేందుకు తగు చర్యలు తీసుకోవలసినదిగా సూచించారు. అంగన్వాడి కేంద్రముల నిర్వహణ ఉత్తమ ప్రతిభ కనపరచిన అంగన్వాడి కార్యకర్త, సహాయకులు పర్యవేక్షకులు, సి.డి.పి.ఓ.లకు ప్రశంసా పత్రములు ఇవ్వటం జరుగుతుందని తెలిపారు. అంగన్వాడి కేంద్రములలో ప్రభుత్వం ద్వారా అందించే సేవలు లోపం లేకుండా నాణ్యతతో కూడిన సేవలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు.

## పెద్ద గోపురంలో సరస్వతి దేవి అలంకరణ



పాలకొల్లు, మేజర్ న్యూస్: పంచారామ క్షేత్రాలలో ఒకటైన శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి దేవస్థానం నందు దేవి శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా 7వ రోజు మూలా నక్షత్రం కావడంతో అమ్మవారి అలంకరణ శ్రీ సరస్వతి దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు, అనేకమంది భక్తులు పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజించారు, భక్తులకు సౌకర్యార్థం దేవస్థానం కార్యనిర్వహణ అధికారి ముచ్చర్ల శ్రీనివాసరావు పర్యవేక్షణలో చేశారు, వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదములు అందజేశారు,

## 11 కెవి 24 గంటల విద్యుత్తు లైను ప్రారంభించిన ఎమ్మెల్యే బాలరాజు



**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్ :** మండలంలోని వంకావారి గూడెం గ్రామం నుండి బర్రింకలపాడు గ్రామం గిరిజన గురుకుల కళాశాల వరకు ఏర్పాటు చేసిన 11 కెవి 24 గంటలు సరఫరా విద్యుత్ లైన్ ను పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన వివరాలు వెల్లడించారు మధ్య బర్రింకలపాడు గ్రామానికి 11కేవి 24 గంటల కరెంటు ను రూ. 25 లక్షలతో ఆర్డిఎస్ పథకం( జి వి ఎస్ ) ద్వారా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బర్రింకలపాడు గ్రామంలో ఏర్పాటు చేసిన 100 కేవీ ట్రాన్స్ఫార్మర్ వద్ద బాలరాజు 24 గంటల కరెంటు లైన్ ను విద్యుత్ అధికారుల సమక్షంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నాళి శ్రీనివాస్, విద్యుత్ శాఖ అధికారులు డి ఈ రాధాకృష్ణ, ఏ డి ఈ రాజ్ కుమార్, జేఈఈ గోలు నాయక్, కన్స్ట్రక్షన్ ఏడీఈ మధు, ఏ ఈ ఈ శ్రీనివాసరావు, ఎస్ ఎల్ ఐ వెంకటేశ్వర్లు, సూపర్వైజర్ సునీల్, జూనియర్ వెంకటేశ్వర్లు అసిస్టెంట్ లైన్మెన్ వెంకటేశ్వర్లు స్థానిక కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాలకొల్లు బిజెపి ఆధ్వర్యంలో సంబరాలు



**పాలకొల్లు,మేజర్ న్యూస్:** హర్యానా అసెంబ్లీ ఫలితాలలో అత్యధిక మెజారిటీతో భారతీయ జనతా పార్టీ విజయం సాధించడం పట్ల , ప్రధాని మోడీ నాయకత్వంలో మూడవసారి ఘనవిజయం సాధించి హ్యాట్రిక్ సాధించడంతోపాటుగా కాశ్మీర్ అసెంబ్లీ ఫలితాలలో 29 స్థానాలతో రెండవ స్థానం పొందినం దుకు గాను పట్టణ భారతీయ జనతా పార్టీ కార్యాలయము వద్ద బిజెపి పట్టణ అధ్యక్షులు జక్కంపూడి కుమార్ అధ్యక్షతన విజయోత్సవ సభ నిర్వహించారు,ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జక్కంపూడి కుమార్, కొల్లి కొండ ప్రసాద్, గవర్ పవన్ నాయుడు, మల్లవోలు సురేష్, బేతిరెడ్డి మల్లికార్జున్ రెడ్డి, కరాటే లక్ష్మీనారాయణ, యినకొండ శేషాద్రి పసుపులేటి నందబాబు, ఎరుబండి బాబి ,కెల్లా శ్రీనివాస్, దిలీప్ జనసేన పార్టీ పాలకొల్లు పట్టణ అధ్యక్షులు చిదగం సురేందర్, ,నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,